1

# నెరవేర్చవలసిన వాగ్దానములు

## 2 కొరింథీయులకు 1:12-2:4

"... మీయెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని" (2:4).

ఇటీవల కాలంలో అనేక సంస్థలను గూర్చి కలుగుతున్న అపవాదులు – సంస్థలన్నింటి పట్ల, వాటి నాయకుల పట్ల పెక్కువర్గాల జనులలో చెడు అభిప్రాయాన్ని కలిగించింది. జనసామాన్యానికి అసలు సేవ చేయని, "ప్రజా సేవకుడు" అనే పదం యొక్క అర్థం అపకీర్తి పాలయింది. ఈ అపనిందలు, పబ్లిక్ మరియు ప్రైవేటు సంస్థలన్నీ, తమనుతాము అభివృద్ధిపరచుకొనే స్వార్థపరుల, మోసగాళ్ళయిన నాయకులచే నిర్వహించబడుతున్నాయని నిర్ణయించవు. కాని విచారించలసినదేమిటంటే అటువంటివారు ఇలాంటి సందేహాలకు, అపవాదులకు కారకులైనప్పటికి, ప్రతి ఒక సంస్థ తన నిజాయితీని ప్రజలకు ప్రదర్శించవలసిన అవసరం ఏర్పడింది.

విరివిగా విస్తరిస్తున్న నిందారోపణలు సంఘ జీవితంలో సహజమైన అంశాలుగా కలుగుతుంటాయి. విశ్వసనీయమైన పరిచర్యను నిర్ణయించుటకు అందుకొరకు ఉన్న సిద్ధాంతపరమైన విషయములను మాత్రమే పరిగణించుట లేదు. లేదా పరిచర్యకు ఏది సరియైన నమూనా అన్న విషయాన్ని పట్టించుకొనుటలేదు. వివిధ సంఘ పరిచర్యలో పాల్గొను వారి చిత్తశుద్ధిని నిరూపించవలసిన ఆవశ్యకత ఉంది. నేటి నిందారోపణలు, స్వీయాభివృద్ధి సూచనగా సంఘం కావిస్తున్న ప్రతి నిర్ణయాన్ని కార్యక్రమాన్ని తరచి చూచుటకు మన కళ్ళను, చెవులను తెరిచాయి.

"క్రొత్త సృష్టి" (5:17) అని తాము దేవుని పక్షమున మాట్లాడుతున్నామని చెప్పుకొనేవారు ఇతరులకంటె భిన్నులుకారు; క్రైస్తవ జీవితాన్ని గురించి, సేవ చేయువాని స్థానాన్ని గురించి, అంచనాల ప్రకారం, ప్రపంచ ప్రమాణాలను అనుసరించి ప్రముఖమైన తీర్మానాలను కావిస్తాం. కొంతమంది క్రైస్తవులు పరిచర్యకొరకు ఒక స్థానాన్ని ఎన్నుకోవడాన్ని, ఒక కంపెనిలో స్థానాన్ని సంపాదించే రీతిగా పరిగణిస్తారు; వారి కార్యసాధనకు ఏ గ్రూపు మంచిదా అడుగు తుంటారు. మనం సంఘ నాయకులను ఎన్నుకోడానికి మామూలుగా లోక రీతినే అనుసరిస్తాం. అపవాదులనారోపించేవారి ప్రకారం, పరిచారకుడు అమ్మకానికి ఉన్నవాడు, తనకు గుర్తింపుకాని, అభివృద్ధి కాని కలుగుతుందంటే అతడు ఒక పరిచర్యనుంచి మరొక దానికి సిద్ధపడుతుంటాడు.

తప్పులెన్నువారు చెప్పేది ఎల్లప్పుడు నిజంకాదు. మనం తీర్మాణాలను చేసేటప్పుడు అన్నిటా లోకరీతిని అనుసరించం. కాని సంఘ కార్యాన్ని, దానిలో మన స్థానాన్ని స్థాపించుకొనుటకు

తరచుగా లోకరీతిని అవలంబించుటకే పూనుకుంటాం. మనం జీవిస్తున్న "నా తరం" మునుముందుగా మన స్వంత అభివృద్ధి పై దృష్టిని సారించమంటుంది. నిస్సందేహంగా నిందాపరులు ఒక్కొక్కసారి నిజం చెబుతుంటారు.

రెండవ కొరింథీయులకు వ్రాసిన పత్రిక నేడు చేస్తున్న సామాన్య విమర్శలకు ప్రతిస్పందనగా ఉంది. పౌలు తాను స్థాపించిన సంఘం యెదుట ప్రతివాదిగా నిలబడడం ఘోర అన్యాయంగా కనిపిస్తుంది. క్రీస్తు తన ద్వారా మాట్లడుతున్నాడని రుజువుచేస్తూ వారి ఆరోపణలకు జవాబు చెప్పవలసివచ్చింది (13:3). చిత్తశుద్ధితో నడచినంత మాత్రాన చాలదు, చిత్తశుద్ధితో నడుచుకొనుచున్నామని యితరులకు తెలుపవలసిన అవసరం ఉంది; కనుక వారు చేసిన నేరారోపణలకు పౌలు జాగ్రతగా ప్రత్యుత్తరం యిచ్చాడన్నది పత్రికలోని ముఖ్యాంశం (పోల్చు 1:13, 14; 13:6).

## సమస్య - వర్తమానికుడు

పత్రికను వ్రాయడానికి గల కారణమును తొలిగా తెలియజేయడమనేది పౌలు రచనలోని సాధారణమైన విధానం. నిర్దిష్టమైన సమస్యలకు ప్రత్యుత్తరంగానే అతడు పత్రికలను వ్రాశాడు. ఆ ముఖ్యమైన విషయాన్ని కృతజ్ఞత (లేక దీవెనల) వచనం తెలిపిన తరువాత తెలుపుట వాడుక. 2 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో, పత్రికకు బలమైన విషయం 1:12–14లో ముఖ్యమైన విషయంగా ఉంది. ఈ వచనాలు చెపుతున్న విధంగా, అపొస్తలుని నడవడి, 2 కొరింథీలోని సమస్య. "మేము లోకములో ఎలాగు నడుచుకొంటిమో" (1:12) అనే విషయం పక్షమున వాదించుటకు 2 కొరింథీ పత్రికను వ్రాస్తున్నాడు. పౌలు యొక్క నడ వడి పై దాడి జరిగినట్టు 1:12–14లోని ధోరణి సూచిస్తునట్టుంది. చదువరులు "గ్రహించాలని" (1:13) పౌలు కోరుతున్నాడు.

"మేము అతిశయించవలసిన విషయం ఒకటి ఉంది" (1:12; NEB) అని పౌలు అంటున్నాడు. పౌలు వాడిన "అతిశయం" అనే పదం (*kauchesis*) వ్యతిరేకార్థంతో "డంబం" అని సాధారణంగా కనిపిస్తుంది. దేవుని పాత్రను మినహాయించి తన పనిని గూర్చి డంబంగా (పోల్చు రోమీయులకు 3:27; 4:2) చెప్పుకొనిన భావమును ఈ పదం తెలియజేస్తుంది. విరోధులతో పోల్చుకుంటె పౌలు అల్పుడని (పోల్చు 5:12; 10:13, 17 చూడు) పౌలు విరోధులు చెప్పుకొంటూ అతిశయించుచున్నారు. వారి అతిశయం మానవ స్వభావం పై ఆధారపడియుంది.

ఏదియేమైన "ప్రభువునందు" అతిశయం ఒకటి ఉంది (పోల్చు 1 కొరింథీయులకు 1:31). దాని విషయమై దేవునికి ఋణపడియున్నాం. "డంబం" అనే పదం (*kauchesis, kauchema*) ఒకని పని విషయమై "ఆతిశయించుటను" తెలుపుటకు ఉపయోగించబడింది. రోమీయులకు వ్రాసిన పత్రికలో పౌలు యిలా అంటున్నాడు, "కాగా, క్రీస్తు యేసునుబట్టి అతిశయకారణం కలదు" (రోమీయులకు 15:17). 2 కొరింథీలో పౌలు "అతిశయించు" వాటి విషయమై తరుచుగా ప్రత్యుత్తరం యిస్తున్నాడు (10:16; 12:1, 9). పౌలు ప్రకారం, యితరుల విషయమై "అతిశయించ" వచ్చు. 7:4 ప్రకారం, అతడు స్థాపించిన సంఘం విషయమై "గొప్ప అతిశయకారణం కలదు" (పోల్చు 9:2). వాస్తవానికి, అతని విషయమై చదువరులు "అతిశయించునట్టు" 1:12లో పౌలు "దేనియందు" అతిశయించుచున్నాడో తెలుపుతున్నాడు.

క్రైస్తవ నడవడి విషయంలో నిజ క్రీస్తు సేవకుడు అతిశయించవచ్చునని ఈ విషయం సూచిస్తుంది. ఉచిత క్రీస్తు సేవకుడుగా (6:4) పౌలునకు "అప్పగించిన" పరిచర్యలోని ప్రత్యేక వివరాలను జ్ఞాపకం చేస్తూ పౌలు 2 కొరింథీలోని అధిక భాగాన్ని రచించాడు.

రెండవ కొరింథీ పత్రిక పౌలు స్వీయ జీవిత చరిత్రలోని విశేష వివరాలతో కూడింది. అందులోని అధిక భాగం తనను తాను సమర్థించుకొనుటకు చేసిన వాదనగా ఉంది (పోల్చు 6:1-10; 11:23-33). ఎలాంటి అతిశయకారణమునైన సహించకపోవడం మన సహజమైన ప్రతిక్రియ. మన నమ్మకత్వాన్ని స్థాపించుటకు అవసరమైన వివరాలను స్మరణకు తెచ్చుకోడం అవసరమని పౌలు జీవిత అనుభవం సూచిస్తుంది. మన అనుభవాలను గురించి వైయక్తికంగా మాట్లాడక మౌనంగా ఉంటాం, ఇతరులు వారి స్వంత చరిత్రను మననం చేసుకుంటే మౌనంగా వింటాం. అయితే మన పరిచర్య విషయమై మనం అక్కరలేని వారంగాను, మాంద్యులుగాను ఉండలేదని ప్రదర్శించవలసిన అవసరం కొన్ని సార్లు ఉన్నట్టు పౌలు "అతిశయించిన" విషయం జ్ఞాపకం చేస్తుంది. మన పనిలో మనం "అతిశయించుతున్నాం" అని యథార్థ చర్యల ద్వారా చూపాలి.

నేడు క్రైస్తవుడు జవాబు యివ్వవలసిన నేరారోపణకే పౌలు కూడ జవాబు యివ్వాలి: "ప్రాపంచిక" ఆలోచనలు ఆతని ప్రవర్తనను నిర్ణయిస్తున్నాయి. అతడు "లోక జ్ఞానమును" [*en sophia sarkike*] అనుసరించి నడుచుకొన లేదని చెప్పాడు (1:12). "కావున నేనీలాగు ఉద్దేశించి … నా యోచనలను శరీరానుసారముగా యోచించుచున్నానా?" అని పౌలు అడిగాడు (1:17). పౌలు పరిశుద్ధాత్మ వరమును పొందిన "నూతన సృష్టి"వలె (5:17) జీవించక "శరీరానుసారంగా" [*kata sarka*] (5:16) మాట్లాడుతు నడుచుకొంటున్నాడు అనే నేరారోపణ ఈ ప్రతివాదన వెనుక ఉన్నట్టుంది. పౌలు జీవితమును శరీరం (*sarx* 1:12, 17; 5:16) ఏలుతుందని కొందరు అంటున్నారు. పౌలు యితరులకంటె భిన్నంగా లేడనీ, అనేకులవలె అతడు కూడ లెక్కచూచుకొంటు తననుతాను సేవించుకొను స్వార్థపరుడని అతని విరోధులు చెప్పుకొంటున్నారు.

ఈలాంటి సందర్భంలో పౌలు ఆత్మ సంబంధియని "పరిశుద్ధతతోను, నిష్కాపట్యముగాను" ప్రవర్తించాడని చెప్పుకొన్నాడు. ఈ సమస్య ముఖ్యమైనది, ఏలయనగా 2:17లో పౌలు చిత్తశుద్ధితో జీవించాడని నొక్కి చెప్పాడు. అతని పరిచర్యయందు పౌలు మోసగాడని, కపటమైనవాడనే నేరారోపణను తప్పించుకొన్నవాడు కాడు. కావున, క్రీస్తు తన ప్రవర్తనలో మార్పు తెచ్చాడని పౌలు చెప్పుకొన్నాడు (1:12-14).

స్వార్థవాదుల పరిశీలనలోనుండి ఎవరు తప్పించుకోలేరని పౌలు ప్రతివాదన జ్ఞాపకం చేస్తుంది. కొన్నిసార్లు, సంఘ నాయకులు మరియు పరిచర్యలో ఉన్నవారు క్రైస్తవులుగా ప్రవర్తించుట లేదని కనుగొనుటకు కొన్నిసార్లు జనులు ప్రయత్నిస్తారు. మనం "నూతన సృష్టి"గా చేయుటకు చెల్లించవలసిన వెల ఏదనగా, మనలనుమనం సమర్పించుకొన్న పనిలో ఏదో "నూతనమైనది" ఉందని నిరూపించుటయే.

## క్రైస్తవులు మరియు వారి నిర్ణయాలు

మన మధ్య కొన్ని పరిస్థితులు అపార్థాలను ఎలాగు కలిగిస్తాయో ఆలాంటి పరిస్థితులే పౌలు చిత్తశుద్ధిగలవాడు కాడనే సందేహాన్ని కలిగించాయి. మాసిదోనియాకు వెళ్ళుటకు

ముందుగా (1:15, 16), శీతకాలమునందు (1 కొరింథీయులకు 16:5, 6), వారియొద్ద కొంతకాలము గడుపుటకు పౌలు వాగ్దానం చేశాడు. 1:15, 23 ప్రకారం పౌలు అనుకొన్నట్టు జరుగలేదు. యిలాంటి మార్పులవలన పౌలు తీర్మానం చేయుటలో "అస్థిరుడని" మరియు "లౌకికుడనే" నిందకు గురి అయ్యాడు. ఇలాంటి సంఘటననుబట్టి కలిగే అపార్థాలను మనం ఊహించవచ్చు: "అతడు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడు"; "అతని మాటలు మంచివి కావు కాబట్టి నీవు అతనిని నమ్మలేవు. అతనికి మేలుకలిగేటట్టు ఉంటే మనకు తెలుపకుండానే అతని నిర్ణయాలను మార్చుకొంటాడు." క్రీస్తు సేవకులైనవారిపై చేసే తీవ్రమైన ఆరోపణ లివి.

విశ్వాసాన్ని, నమ్మకత్వాన్ని సందేహించినప్పుడు క్రీస్తుని ఎవరూ విజయవంతంగా సేవించలేరు. 1:18–20లో అతని మాటలు నమ్మదగినవని చూపించాడు. "... మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదన్నట్టుగా ఉండలేదు" (1:18). క్రైస్తవుని ప్రకటన అస్పష్టమైన "అవును మరియు కాదు" అన్నట్టు ఎప్పుడూ ఉండదు. ప్రతి ఆరాధన సేవలో, సంఘము "ఆమేన్" అని చెప్పునప్పుడు యేసు దేవుని "అవుననువాడై యున్నాడు" అని స్మరణకు తెస్తుంది. వాస్తవానికి, లేఖనాల సారాంశాన్నంతటిని దేవుని వాగ్దానాలు అనే శీర్షిక క్రిందికి పౌలు చేర్చాడు. క్రీస్తు యేసునందు దేవుని వాక్యం "నిష్ఫలముగా దేవుని యొద్దకు మరలదు" మరియు అది దేవునికి "అనుకూలమైన దానిని నెరవేర్చును" (యెషయ 55:11) అని సంఘం ఎరుగును.

ప్రప్రథమంగా మన దృష్టికి, దేవుడు తన వాగ్దాన విషయములో నమ్మదగినవాడనే చిన్న వ్యాసం, పౌలు తన ప్రవర్తన పక్షమున చేసిన ప్రతివాదనలో ఉండదగినది కాదనిపిస్తుంది (1:20). మాట నెరవేర్చు దేవునితో తన ప్రవర్తన పొసగినట్టు ఉందని నిరూపించుకొనుట పౌలుకు అవశ్యకమైనది. దేవుని స్వభావానికి విశ్వసనీయతగల పరిచర్యకు సంబంధముంది.

క్రైస్తవుని చిహ్నమేది? పౌలు ప్రకారం, మాటలో నమ్మకత్వం మరియు యితరులకు చేసిన వాగ్దానములను నెరవేర్చుట ఒక పరీక్ష. క్రీస్తు యేసునందున్న క్రీస్తు సేవకుడు దేవుడు తన వాగ్దానం విషయములో నమ్మదగినవాడని ప్రకటించువాడు మాత్రమే కాదు. యితరుల యెడల కూడ నమ్మకమైన జీవన శైలిని రూపొందించుకొనుచున్నాడనేది క్రైస్తవుని చిహ్నమైయుంది. వాగ్దానములను నెరవేర్చుట రెండవ స్థాయికి చేరుకొన్న మన నాగరికతలో వాస్తవికత పరీక్ష ప్రశంసించదగినది కాదు. "మన అభిరుచులను బహిరంగపరచాలి" మరియు అనిర్దిష్టంగా అనుకూలమైనవిగా ఉండాలని నేటి తరం యొక్క ప్రచారం తెలియచేస్తుంది. "మన అభిరుచులను బహిరంగపరచాలి" అనేది మనకు లాభకరంగా లేనివాటిని యితరులకు వాగ్దానం చేయుటను నిరాకరింప చేస్తుంది. వ్యక్తిగతమైన స్వాతంత్ర్యమును అడ్డగించు వాగ్దానములను, దాంపత్యభాగస్వామికి కూడ నిరవధికంగా నెరవేర్చుట అసాధ్యమని నేటి తరము యొక్క ప్రచారం సూచిస్తుంది. మనలను మనమే అభివృద్ధి పరచుకొను అభిరుచులను ఎల్లప్పుడు వెంబడించ సిద్ధపడతాం మరియు అనుకూలించే వాటి ప్రక్కన నిలిచియుండడానికి బలవంత పెట్టే నాగరికతను కలిగియున్నాం.

ఈ "ప్రాపంచిక" దృష్టి సంఘమును ప్రత్యక్షంగా శోధిస్తుంది. సమస్యలున్న సంఘమునకు విశ్వాసమును చూపుట కష్టతరమైన పని. తమ అదుపులో ఉంచుకోలేనంత సమస్యలుగల సమాజముతో కలిసి బాధలను పంచుకొంటూ నమ్మకంగా కొనసాగ డానికి తీర్మానించుకొన్నవారు చెల్లించవలసిన మానసికమైన మరియు శారీరకమైన ఒడంబడిక

కావాలి. ఉదాహరణకు, పొరుగువాని లేక పొరుగు దేశము యొక్క స్వభావము సంఘమును నిశ్చయముగా దుర్బలపరుచును. గతములో చేసిన చెడు నిర్ణయాలను బట్టి సంఘము బాధింపబడును. బలహీనమైన నాయకత్వాన్ని ప్రదర్శించు తరుచుగా చేయు నిర్ణయాల విధానాల విషయమై మనము కూడ అసంతృప్తులై ఉందుము. "మానవ దృక్పథమును బట్టి," సమస్యలు గల సమాజముతో కలిసి ఉండుటను నిరోధించడం మరియు "మన అభిరుచులను బహిరంగంగా ఉంచడం" సరియైన ప్రతిస్పందనగా ఉంటుంది.

యితరులు పౌలును చపలచిత్తం గలవాడని నిందించినప్పుడు, తన ప్రవర్తన సువార్తతో నిలకడగా ఉందని పౌలు నొక్కి చెప్పాడు. తన వాగ్దానాల విషయమై "అవునను" దేవునినుండి తన వ్యక్తిగతమైన అప్పగింత యొక్క తీవ్రతను నేర్చుకొనియున్నాడు. పరిస్థితులు అతని సంకల్పాలను మార్చుకొనుటకు ఒత్తిడి చేస్తున్నా, వ్యక్తిగతమైన సమర్థతతో అతని చర్యలు నడిపింపబడలేదు. సువార్త కథలతో రూపొందింపబడిన వ్యక్తిత్వం పౌలునకు ఉంది.

మంచివాటిని చెప్పడం మాత్రమే విశ్వసనీయత శిష్యత్వం అని పౌలు వాదన కాదు. సువార్త వర్తమానమునకు అనుగుణమైన ప్రవర్తనతో కూడినది. Sören Kierkegaard పిచ్చివారిలోనుండి తప్పించుకొని పోయిన వానిని గూర్చిన కథను చెప్పాడు. అతడు ప్రక్కనున్న పట్టణములోని వారిచే నిజముగా పిచ్చివాడని గుర్తింపబడి మరల తాను ఉన్న సంస్థలోనికే తిరిగి వచ్చాడు. ఆ పిచ్చివాడు మతి చాంచల్యాన్ని దాచి, తాను మంచివాడని అందరూ నమ్మగలిగిన సాధారణ సత్యాలను గట్టిగా చెప్పి ఒప్పించదలచాడు. అతడు దారిలో వెళ్ళతున్న ప్రతిఒక్కరి దగ్గరకు వెళ్ళి "భూమి గుండ్రంగా ఉంది. భూమి గుండ్రంగా ఉంది" అని చెప్ప సాగాడు. అతనిని పట్టుకొని మతి మాంద్యుల సంస్థకు అప్పగించారనేది చెప్పనవసరం లేదు. ఈ కథను చెప్పేవాడు, కేవలం సత్యాన్ని వెల్లడించడం మాత్రమే చాలదని సూచిస్తున్నాడు. నిజమైన సత్యం వలన ప్రభావితం కాని వారి జీవితం వారి నోటినుండి వెలువడే మాటలను అర్థరహితమైనవిగా చేస్తుంది.[1]

కథవలన నిజమైన క్రైస్తవుడు రూపుదిద్దుకున్నాడు. మనలను మనము ప్రకటించు కొనక క్రీస్తుని ప్రకటిస్తున్నామనేది నిజమైనప్పటికి, మన ప్రకటనలో మరియు ఉపదేశములో "నేను" అనేది ఉంది. సువార్త సేవకుడు నమ్మదగినవాడైతేనే సువార్త నమ్మదగినదై ఉంటుందని 2 కొరింథీలో పలుసార్లు కనిపించే "నేను" అనే పదం జ్ఞాపకం చేస్తుంది.

పౌలు "శరీరానుసారుడు" (అక్షరార్థంగా, "శరీరి," 1:12) అనే ఆరోపణకు, తన వాగ్దానములు నెరవేర్చిన (1:21) మరియు సంఘమునకు ఆత్మను "సంచకరువుగా" అనుగ్రహించిన దేవుడే తనకు పనిని అప్పగించాడని తన చదువరులకు జ్ఞాపకం చేస్తున్నాడు (1:22; పోల్చు 5:5; ఎఫెసీయులకు 1:14). ఆత్మద్వారా దేవుని అభయం సంఘానికి ఇంతకు ముందుగానే ఉన్నది. కాని దేవుని విశ్వసనీయతను జ్ఞాపకం చేస్తుంది. దేవుని నమ్మకత్వానికి అనుగుణంగా పౌలు ప్రవర్తిస్తున్నాడు.

## "ప్రత్యేకముగా మీ పట్ల నాకుగల ప్రేమ"

పౌలు ఎందుచేత తన మాటను నెరవేర్చుకోలేదు మరియు తన ఉద్దేశాలను యితరులు పరీక్షించేలా ఎందుకు వదలిపెట్టాడు. అతడు 1:23లో స్పష్టమైన జవాబును యిస్తున్నాడు, "... రక్షింపనొల్లక నేను మరల కొరింథునకు రాలేదు." కొరింథీ సంఘముతో ఉన్న

ప్రకోపమును పౌలు తరువాత వివరించాడు. ఇది మరెక్కడ దాఖలు చేయబడలేదు. 1:3–2:13 వచనాలలో నిరూపించినట్టు, కొరింథీ సంఘం పౌలునకు దుఃఖాన్ని కలిగించింది (2:1). ఒక సందర్భములో బహిరంగంగా తిరుగబడి దుఃఖాన్ని (2:5) కలిగించిన వారిని ఎదుర్కొనుటకు పౌలు దుఃఖముతో వారి యొద్దకు వెళ్ళాడు (2:4). తరువాత పౌలు "నిండు శ్రమతోను మనోవేదనతోను" ఒక ఉత్తరాన్ని వ్రాశాడు. ఆ తరువాత ఒక సంధర్భములో పౌలు త్రోయకు వెళ్ళి అక్కడ తీతుని కలుసుకొన నిరీక్షించాడు. సువార్త పనిలో విజయవంతుడై ఉన్నప్పటికి ("ప్రభువునందు నాకు ఒక ద్వారము తెరువబడియుండగా"), పౌలు "సెలవు" పుచ్చుకొని మాసిదోనీయాకు బయలుదేరాడు (2:13). 2:13 పౌలు యొక్క అక్కరను గూర్చి వివరిస్తుంది, అందులో అతడు యిలా అన్నాడు, "సహోదరుడైన తీతు నాకు కనబడనందున నా మనస్సులో నెమ్మది లేదు; ..." అవిధేయతగల సంఘము నిమిత్తము విజయవంతమైన పనిని ప్రమాదములో పెట్టాడు!

సాధారణ మానవ దృక్పథములో, సమస్యలుగల సంఘములో మానసిక బాంధవ్యం నిలుపుకోడంలో పౌలు తలచిన విలువలకు స్థానం లేదు. కృతజ్ఞతలేని మరియు సమస్యలుగల సంఘముతో వ్యవహరించుటకు తన విజయవంతమైన పరిచర్యను వదలి పెట్టుటను సులువుగా గ్రహించలేకున్నాం. అయితే పౌలు చలించిపోయాడు (11:28), "ఇవియును గాక సంఘములన్నిటిని గూర్చిన చింతయు కలదు." సమకాలిక భాషలో, సంఘము నిమిత్తము, పౌలు భారమును క్రైస్తవ చిహ్నంగా అంగీకరించవలసింది.

సామాన్య మానవ దృష్టికి వ్యతిరేకంగా పౌలుకున్న "సంఘములన్నిటిని గూర్చిన చింత" మరియు తరుచుగా అతనికి ఎదురవుతున్న ఒత్తిడి నిస్వార్థతను చూచిస్తున్నాయి. యితరుల యెడల ఉన్న చింతనుబట్టి అతడు అలా ప్రవర్తించాడని అతని చర్యలు నిరూపిస్తున్నాయి. "మీయందు కనికరము కలిగినందున ..." అని అన్నాడు (1:23). ఈ అవిధేయతగల సంఘము పట్ల పౌలుకున్న "ప్రేమను" చూపుటకు అలా చేసాడని చెప్పుకొన్నాడు (2:4) ఈ స్థానిక సంఘమును ప్రేమించుట అంత సులువేమి కాదు.

చింత కలిగించే పరిస్థితులనుండి దూరంగా ఉండాలని తరుచుగా మనం మాట్లాడు తుంటాం. సువార్తికులు మరియు యితరులు సంఘ సమస్యలను యింటికి తీసుకొని వెళ్ళరాదని కొందరు అంటారు. అయితే, యితరుల నిమిత్తం కొంత అసౌకర్యాన్ని అనుభవించుటకు సిద్ధంగా ఉండడం క్రైస్తవుని చిహ్నమై ఉంది. ఇబ్బంది కలిగించే టెలిఫోన్ కాల్సు మరియు మన దినచర్యల కార్యకలాపాలకు ఇబ్బంది కలిగించే సభలు చేర్చవచ్చు. ఇతరుల నిమిత్తం మనలను మనం రిక్తులునుగా చేసుకోగల మనస్సు ఇందులో చేర్చబడింది. తనకు యిష్టము వచ్చినప్పుడు "నన్ను భంగపరచకు!" అని తన యింటి ద్వారము దగ్గర బోర్డు తగిలించుకొనిన నిర్వాహకుని విధానం మన పనికి ఆదర్శం కాదు. తన జీవితాన్ని అనేకులకు సమర్పించిన "యితరుల కొరకైన మనిషి" మనకు ఆదర్శం.

తనను తానే యితరులకొరకు అప్పగించుకొన్నవాడు పౌలుకు మాదిరియైయున్నాడు. సంఘముతో దుఃఖమును అనుభవించుట ద్వార, జీవితం పై సిలువ చూపించిన ప్రభావమును పౌలు నిరూపించాడు. "అందరికొరకు ఒకడు మృతిపొందెను కనుక అందరును మృతిపొందిరి" (5:14). ఈ వాస్తవం స్వలాభంతో జీవించే ప్రతివానికి ముగింపు ఉందని తెలుపుతుంది (5:15).

## ముగింపు

క్రైస్తవుని చిహ్నమేది? పౌలునకైతే, ఆ కథవలన జీవితం రూపుదిద్దబడిందని తెలిపే జీవితం. "రికార్డును చూడు," అతడు యిలా చెప్పుతున్నట్టుంది, "మరియు అది చిల్లర వర్తకుని రికార్డులాంటిదేమో చూడు." "నా వ్యక్తిగత కథను చూడు, అది ఆ కథలో సరిపోతుందేమో చూడు" ఈ ప్రత్యుత్తరం క్రైస్తవుని అంతిమ చిహ్నం.

మన పరిచర్యలో మనం సంప్రదించవలసిన రికార్డును సంగ్రహిస్తుంటాం. ఏలయనగా, ఈ రికార్డు మన సమర్పణకు నిదర్శనం. సమస్య వర్తమానం మరియు వర్తమానికుడైతే, అతడు ప్రకటిస్తున్న సందేశము చేత రూపుదిద్దబడుతున్నాడో లేదో వర్తమానికుని ప్రవర్తన సూచిస్తుంది.

---

సూచన

[1]Sören Kierkegaard, *Concluding Unscientific Postscript*, trans. David Swenson and Walter Lowrie (Princeton: Princeton University Press, 1941), 159; quoted in Fred Craddock, *Overhearing the Gospel* (Nashville: Abingdon, 1978), 50.